సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 10 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 12.04.2025

## వల్మిడిలో పారువేట

జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మడి రామాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం రాత్రి ఉత్సవాల్లో భాగంగా పారువేట కార్యక్రమాన్ని నిర్వహించారు. బంగారు లేడిని వేటాడిన సంఘటన భక్తులకు కట్టిపడేసింది. ఈ దృశ్యాన్ని చూడడానికి వేలాది మంది తరలించారు. పోలీసులు ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

- మన చౌరాస్తా, పాలకుర్తి






2 లో

## పూలే ఆశయలను కొనసాగిద్దాం

జిల్లా అభివృద్ధికి

## కృషి చేయాలి

- వరంగల్ ఎంపీ కడియం కావ్య



3 లో

General News



# పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**
- **ఘనంగా జ్యోతిబా పూలే జయంతి**

**జనగామ, మన చౌరాస్తా :** మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సామాజిక ఉద్యమకారుడిగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా అన్ని వర్గాల సమానత్వానికి పాటుపడిన మహాత్మా జ్యోతిబా పూలే సేవలు నేటి సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. సమానత్వం లేని కాలంలో సత్య శోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి సమానత్వానికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడటమే కాకుండా, సంఘ సంస్కర్తగా సేవలందించారని, ఆయన చేసిన కృషి ఫలితంగానే సమాజంలో నేడు మార్పులు వచ్చాయని, ఆనాటి పరిస్థితులు, నేటి పరిస్థితులు వేరైనప్పటికీ, మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే చదువు ప్రాముఖ్యతను విస్తరింపజేశారని, ప్రత్యేకించి మహిళల విద్యకు కృషి చేశారని, సతీసహగమనం, వర్ణ వ్యవస్థ నిర్మూలనకు తన జీవితాన్ని త్యాగం చేశారని వెల్లడించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని నూతనంగా ప్రారంభించిందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తోందని పేర్కొన్నారు. ఈ నెల 14వ వరకు ఆసక్తి గల వారు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదే విధంగా పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో, అలాగే ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రంలో దరఖాస్తులకు సంబంధించిన ధ్రువపత్రాలను సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రవీందర్, డీఎస్సీడీఓ విక్రమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కల్లు గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బార్నె వెంకట మల్లయ్య, జిల్లా పద్మశాలి సంఘ అధ్యక్షులు వేముల బాలరాజ్, విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు నారోజు రామేశ్వర చారి, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జామ మల్లేష్, కురుమ సంఘ అధ్యక్షులు బాల్దే మల్లేశం, వడ్డెర సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి దుర్గయ్య, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు శివరాత్రి కుమార్, సంచార జాతుల జిల్లా అధ్యక్షులు కడారి రమేష్, కురుమ సంఘ పట్టణ కార్యదర్శి జూకంటి శ్రీశైలం, రజక సంఘ నాయకులు మామిడల రాజు, కురుమ సంఘ నాయకులు మంగ రామకృష్ణ, సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమకారుడు పూలే

- **టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు**



**జనగామ, మన చౌరాస్తా :** సాంఘిక దురాచారాలు రూపుమాపాలంటే విద్యనే సరైన మార్గమని నమ్మి, ఎన్ని ఆటంకాలు వచ్చినా మొక్కవోని ధైర్యం తో బహుజనులకు ,మహిళల విద్య కొరకు విశేష కృషిచేసిన మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయమని టీఎస్యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు అన్నారు. జ్యోతిరావు పూలే జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని టీఎస్యూటీఎఫ్కార్యాలయం వద్ద ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్ అధ్యక్షతన సమావేశమై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ ఆనాటి సాంఘిక దురాచారాలు బహుజనులు విద్యను నేర్చుకోవడం అధర్మం అని, అపచారం అని బహుజనులను అంటరాని వారు అని వారు ఉన్న చోటు, తాకిన చోటు మలినం అవుతుందని, వితంతు స్త్రీలు గుండుతోనే ఉండాలని, వారిని చూస్తే అపవిత్రమని, వారు ఏ శుభకార్యాలకు రావద్దు అని ఇలాంటి ఎన్నో సాంఘిక దురాచారాలు అమలులో ఉన్న రోజుల్లో ఈ సాంఘిక దురాచారాలు రూపుమాపాలంటే విద్యనే సరియైన ఆయుధమని బలంగా నమ్మిన వ్యక్తి జ్యోతిబాపూలే అన్నారు. బహుజన వాడల్లో విద్య అనే జ్ఞాన జ్యోతులు వెలిగించి మహాత్మునిగా నిలిచాడని కొనియాడారు. ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్ మాట్లాడుతూ ఈ పోరాటంలో సమాజంలో కుటిల బుద్ధి ఉన్న పెద్ద మనుషులతో అనేక అవమానాలు అనేక అడ్డంకులు వచ్చినప్పటికీ మొక్కవోని దీక్షతో ముందుకు నడిచాడన్నారు. అందుకే ఆయన బహుజనుల గుండెల్లో మహాత్ముడు అయ్యాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కృష్ణ, మండలాల బాధ్యులు కనకయ్య, శ్రీనివాస్, ఆగయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక విప్లవకారుడు పూలే

- **సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**

**చేర్యాల, మన చౌరాస్తా :** జ్యోతిరావు పూలే గొప్ప సామాజికి విప్లవకారుడని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి మల్లారెడ్డి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పూలే చేసిన కృషిలో చదువు ప్రాముఖ్యతను గూర్చి మాత్రమే చెబితే సరిపోదని సైన్స్ అంతగా అభివృద్ధి కానీ ఆ రోజుల్లో 150 సంవత్సరాల క్రితమే మూఢనమ్మకాలను వ్యతిరేకించాడన్నారు. స్త్రీ సమానత్వాన్ని కోరారని తెలిపారు. తన భార్య సావిత్రి బాయి పూలేకు చదువు చెప్పాడని, ఆమె ద్వారా శూద్ర, అతిశూద్ర మహిళలకు అనేక అవమానాలు భరించి చదువు నేర్పించాడని తెలిపారు. వితంతు వివాహాలను ప్రోత్సహిస్తూ ఉద్యమాలు చేశారని, రైతు బాగుండాలని వ్యవసాయ సంస్కరణలు ప్రతిపాదించారన్నారు. ఆయన చేసిన వాటిని ఆచరించి అందరికీ ఆదర్శంగా ఉండటమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ళబండి నాగరాజు, శాఖ కార్యదర్శులు పోలోజు శ్రీహరి, ముత్యాల ప్రభాకర్, ఇప్పకాయల శోభ, ఆముదాల నర్సిరెడ్డి, బోయిన మల్లేశం, ఆముదాల రంజిత్ రెడ్డి, ఎర్రబోసు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ పాస్ బ్రిడ్జి కోసం ఎంపీ చామలకు వినతి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని ఇందిరమ్మ బాణాపురం కాలనీ వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు లో అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేయాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కోరారు. ఈ మేరకు శుక్రవారం సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ఆధ్వర్యంలో సీపీఎం బృందం కలెక్టరేట్లో కలిసి సమస్యను వివరించారు. ఇందుకు స్పందించిన ఎంపీ ఈ విషయాన్ని జిల్లా దిశా సమీక్ష సమావేశంలో అధికారుల సమక్షంలో సంబంధిత నేషనల్ హైవే అధికారులతో మాట్లాడానని ఎన్ హెచ్ అథారిటీ ఈఎన్సీకి కూడా సిఫారసులు చేస్తానని తెలిపారు. ఇదే విషయాన్ని మున్సిపల్ మాజీ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ కంచ రాములు, కాంగ్రెస్ నాయకులు జయ మల్లేశం కూడా ఎంపీకి తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్ పాల్గొన్నారు.



Local News




# జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

- వరంగల్ ఎంపీ కడియం కావ్య

**జనగామ, మన చౌరాస్తా :** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశ కమిటీ చైర్మన్ కడియం కావ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు, దిశ కమిటీ కోకన్వీనర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, డీఆర్డీఏ వసంత లతో కలిసి ఘనపూర్ వారు జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా సామాజిక తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వివిధ శాఖల అభివృద్ధి పనులకు సంబంధించిన పలు అంశాలపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించి సమీక్షించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా ఒక్కసారి కూడా దిశ సమావేశం నిర్వహించలేదని, ఇక పై నిరంతరం దిశ సమావేశం ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బాలసదన్ లో మహిళల పట్ల ప్రత్యేక పర్యవేక్షణతో పాటు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్ జెండర్లకు వారానికి రెండు సార్లు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అలాగే ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ క్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటీ కోకన్వీనర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు మరింతగా కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన, చర్చించిన, పరిష్కార విషయాలను ప్రతి మూడు మాసాలకు సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. జాతీయ రహదారుల రంగంలో పనులు వేగవంతం అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.

తదనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లను అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు నాలాల మరమ్మతులపై చర్యలు చేపట్టాలని, అప్పుడే రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి ఉపాధి హామీ పథకం కింద 31 లక్షల 7 వేల పని దినాలను కూలీలకు కల్పించడం జరిగిందని, అలాగే రాష్ట్రంలో 4వ స్థానంలో ఉన్నామన్నారు. ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన పథకం కింద భూగర్భ జలాలను పెంపొందించే విధంగా వాటర్ షెడ్ పనులను చేపట్టామన్నారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల కింద పట్టణంలో 760 ఇళ్లకు, గ్రామీణంలో 3633 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓ గోపీరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.






## సీఎం, ఎమ్మెల్యేపై ఓ రైతు అభిమానం

**పాలకుర్తి, మన చౌరాస్తా :** సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిపై ఓ రైతు వినూత్నంగా అభిమానాన్ని చాటుకున్నారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురంకు చెందిన గాదరి రామయ్య కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకుడు. దశాబ్దాలుగా పార్టీలోనే కొనసాగుతున్నారు. సన్నాలకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుండడంతో పాటు సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు జరపడంపై ఆయన అభిమానాన్ని చాటుకున్నారు. ఏకంగా సీఎం, ఎమ్మెల్యే పై ప్రేమ, అభిమానంతో తన ధాన్యం రాసిపై వారి చిత్రాలు గీశారు. అంతేకాక పార్టీ రంగులను వేశారు. రైతులు వాటిని చూసి హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్లపై ధాన్యాన్ని పోయొద్దు





**చేర్యాల, మన చౌరాస్తా :** రోడ్లపై ధాన్యం పోసి ఇతరుల మరణానికి కారణం కావద్దని చేర్యాల ఎస్సై నిరేష్ అన్నారు. రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాల్లో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలని , నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని,రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుందని, కాబట్టి రైతులు గమనించి రోడ్లపై ధాన్యం పోయకుండా చూసుకోవాలని అన్నారు.

## కడవేర్గును సందర్శించిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు



**చేర్యాల, మన చౌరాస్తా :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గావ్ చలో బస్తీ చలో అభియాన్‌లో భాగంగా చేర్యాల రూరల్ మండలము కడవేర్గు గ్రామ కార్యకర్తలతో బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బురుగు సురేశ్ గౌడ్ కలిసి ఆ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అంగన్వాడి కేంద్రాలను, ఎన్ఆర్ఐజీఎస్ కింద చేపట్టిన సీసీ రోడ్లను, రేషన్ షాప్ లో ఇస్తున్న సన్న బియ్యం పంపిణీ పరిశీలించారు. కార్యకర్తలు కేంద్ర పథకాలపై ప్రచారం చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మడికొండ శ్రీనివాస్ రావు, చల్ల బాల్ రెడ్డి, బయ్యారపు యాదగిరి గౌడ్, జాలిగామ రమేష్, కాసుల మల్లేశం, గర్నపెల్లి సందీప్ పాల్గొన్నారు.



## దూసుకెళ్తున్న
# దీపిక

కేరక్టర్లో దమ్ముండాలి గానీ, స్క్రీన్ మీద లవర్గా చేస్తే ఏంటి? పిల్లల తల్లిగా చేస్తే ఏంటి? అనే క్లారిటీకి వచ్చేశారు మన హీరోయిన్లు. ఒకరిని చూసి మరొకరు సిల్వర్ స్క్రీన్ మీద అమ్మతనాన్ని ఆస్వాదించడానికి సిద్ధమవుతున్నారు. షారుఖ్ తనయ సుహానా నటిస్తున్న కింగ్ మూవీలో దీపిక నటిస్తారనే వార్తలు నార్త్ లో స్పీడందుకున్నాయి. సుహానాకు తల్లిగా చేయడానికి దీపిక పదుకోన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. ఈ సినిమాలోనే కాదు, ఇంతకు ముందు కూడా జవాన్, బ్రహ్మాస్త్ర, కల్కి.. మూవీ ఏదైనా మదర్ రోల్‌కి ఓకే అనేశారు దీపిక. సౌత్‌లో ఇదే రూట్లో ఉన్నారు నయనతార. పిల్లల తల్లిగా చేయడానికి ఎప్పుడూ వెనకాడలేదు లేడీ సూపర్‌స్టార్ నయనతార. ఆమె బాలీవుడ్ ఎంట్రీ జవాన్‌లోనూ ధైర్యంగా ఓ పాపకు తల్లిగా నటించారు. రీసెంట్ గా రిలీజ్ అయిన గ్లింప్స్ రాక్కాయిలోనూ తల్లిగా మెప్పించారు. తెలుగులో సమంత కూడా ఎప్పటి నుంచో ఈ రూట్లోనే ట్రావెల్ చేస్తున్నారు. రీసెంట్ సిటాడెల్‌లోనూ తల్లిగా సామ్ పెర్ఫార్మెన్స్ కి మంచి మార్కులు పడ్డాయి. సీనియర్ హీరోయిన్లలో శ్రుతి హాసన్ కూడా ఈ తరహా ప్రాజెక్టుల్లో ఎప్పుడో యాక్ట్ చేశారు. క్లాస్ కల్యాణిగా ఆమె మెప్పపొందింది ఓ కొడుకుకు తల్లిగానే. త్రిషను లియోలో చూసిన వారు.. అదేంటి? అంత పెద్ద పిల్లలకు తల్లిగా చేయడానికి ఆమె ఎలా ఒప్పకున్నారు? అని వండర్ అయ్యారు. విజయ్, త్రిష పెయిర్ తల్లిదండ్రులుగా సూపర్బ్ అంటూ ప్రశంసలు అందుకుంది. దీపావళికి రిలీజ్ అయి బ్లాక్ బస్టర్ సక్సెస్ తెచ్చుకున్న మూవీ లక్కీ భాస్కర్. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కూడా ఓ అబ్బాయికి తల్లిగా నటించి మెప్పించారు. కథలో దమ్ముంటే హీరోయిన్‌కి పిల్లలున్నా.. లేకున్నా.. ఆడియన్స్ దగ్గర మైనస్ మార్కులేం పడవు. పైపెచ్చు.. మంచి పెర్ఫార్మర్ అనే పేరుతో దూసుకుపోవచ్చనే ధీమాతో ఈ తరహా రోల్స్ కి ఓకే చెప్పేస్తున్నారు మన నాయికలు.